## మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

వేములవాడ, జనవరి 27: వేములవాడ మున్సిపల్‌లో ఖాళీ అయిన వైస్ చైర్మన్ పదవీకి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నిక నిర్వహించాలని ఆదేశించినట్లు కమిషనర్ అన్వేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23వ వార్డు కౌన్సిలర్ మధు రాజేందర్ తన వైస్ చైర్మన్ పదవీకి రాజీనామా చేసి, గత డిసెంబర్ 7న మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా లేఖ అందించారు. మధురాజేందర్‌తో వాంగ్మూలం తీసుకున్న కలెక్టర్ అనురాగ్‌జయంతి ఈ నెల 5న రాజీనామాను ఆమోదించారు. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ వైస్ చైర్మన్ పదవీకి ఎన్నిక నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఫిబ్రవరి 8లోగా కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం కావాలన్నారు. కలెక్టర్ నియమించిన ప్రత్యేక గెజిట్ అధికారి సమక్షంలో ఫిబ్రవరి 12న సమావేశం నిర్వహించి, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

## చాంపియన్‌షిప్ పోటీలు

సిరిసిల్ల టౌన్, జనవరి 27: జిల్లాలో వాలీబాల్ చాంపియన్‌షిప్-2024 పేరుతో యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడాధికారి అజ్మీరా రాందాస్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో డీపీఆర్వో మామిండ్ల దశరథం, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్‌తో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని రెండో అంతస్తులో గల యువజన, క్రీడాధికారి ఆఫీస్‌లో ఫిబ్రవరి 5లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నంబర్లలో (9440239783, 9059465889), సంప్రదించాలని సూచించారు.


WANTED PROs
We are hiring PROs to endorse the real subject, the true need of students.
Salary + Incentives
Rs.40000/- Sal. : 40 Admissions
Rs.50000/- Sal. : 50 Admissions
SRI SAASTRA
JUNIOR COLLEGE, HYDERABAD
Principal : Dosada Shivani
Ph :8500003437

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★I, VADLURI SRILATHA, W/o. Raju, R/o. 5-89, Potlapally, Husnabad, Siddipet, T.S. have Changed My Name as BONAGIRI SRILATHA, W/o. Raju.
NT-311501

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


# సొంతూరిపై మమకారం

- 'కోరెం' సేవలో చెన్నాడి కుటుంబం
- గ్రామాభివృద్ధికి విశేష కృషి
- ఇప్పటికే ₹ 1.50 కోట్లతో పనులు
- ప్రభుత్వ భవనాలకు విరాళంగా సొంత స్థలాలు
- నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



చెన్నాడి సుధాకర్‌రావు-వీణ దంపతులు
కోరెం గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

కోరెం గ్రామానికి చెందిన చెన్నాడి హన్మంతరావు, శాంతమ్మ కొడుకులైన మార్తాండరావు, జగన్మోహన్‌రావు, మధన్‌మోహన్‌రావు, సుధాకర్‌రావు, అలాగే చెన్నాడి సత్యనారాయణరావు, లక్ష్మమ్మ కొడుకైన రవీందర్‌రావు గ్రామాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారు. తల్లిదండ్రుల ఆశయం మేరకు సొంతూరి సేవలో తరిస్తున్నారు. ఎప్పటికప్పుడు గ్రామ అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పనులు చేస్తున్నారు. ఇంకా ఏ ప్రభుత్వ భవన నిర్మాణానికి స్థలం అవసరమైనా విరాళంగా అందిస్తున్నారు. ఇప్పటికే 33/11 విద్యుత్తు ఉప కేంద్రానికి, రైతు వేదికకు అందజేశారు. వైకుంఠధామం నిర్మాణానికి రెండెకరాల స్థలం అవసరం పడగా, ఆ ప్రాంతంలో అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు చేసి మరీ ఇచ్చారు. తాజాగా గ్రా మ జీపీ భవనానికి విరాళంగా అందజేశారు. మరోవైపు గ్రామంలో కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తున్నారు. ₹10లక్షలతో రజక సం ఘ భవనం నిర్మించారు. మరో సామాజిక వర్గం కోసం ఎల్లమ్మ గుడిని నిర్మిస్తున్నారు.

### స్కూల్, జీపీ భవనాల ప్రారంభోత్సవం

గ్రామంలో పూర్తిగా శిథిలమైన ప్రాథమిక పాఠశాలను తొలగించి కార్పొరేట్ స్థాయిలో ₹61లక్షలతో భవనం నిర్మించారు. స్కూల్‌లో మధ్యాహ్నం భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, వంట గది, మూత్రశాలలు, వాష్‌రూంలు, ప్రహరీ నిర్మించి విద్యార్థుల తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొన్నారు. ఇక గ్రామపంచాయతీ భవనానికి స్థలం విరాళంగా ఇవ్వడంతోపాటు ₹48లక్షలు వెచ్చించి జీ ప్లస్ వన్ పద్ధతిలో ఆధునిక హంగులతో భవనాన్ని నిర్మిం చి గ్రామస్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఇప్పటి వరకు గ్రామాభివృద్ధికి ₹1.50కోట్లపైనే వెచ్చించారు. కాగా, నూతనంగా నిర్మించిన స్కూల్‌తోపాటు జీపీ భవనాలకు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభోత్సవం చేయబోతున్నట్లు స్థానిక సర్పంచ్ చెన్నాడి రాజ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ చెన్నా డి సుధాకర్‌రావు తెలిపారు.

"వారి పథం. జన చేతనం. సమాజ సేవే అభిమతం. సొంతూరిని అభివృద్ధి చేయడం అంటే మహా ఇష్టం. వారే చెన్నాడి కుటుంబ సభ్యులు. తల్లిదండ్రులపై ఉన్న అభిమానంతో వారి కోరిక మేరకు జన్మనిచ్చిన కోరెం గ్రామ రుణం తీర్చుకుంటున్నారు. ప్రజల సౌకర్యార్థం సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేయడమేకాదు గ్రామంలో ప్రభుత్వ భవనాలకు భూ విరాళం కూడా చేస్తున్నారు. కమ్యూనిటీహాల్స్, ఆలయాలు నిర్మించి ఇస్తున్నారు. తాజాగా కార్పొరేట్ హంగులతో స్కూల్, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించగా, నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవం చేయబోతున్నారు.
- బోయినపల్లి, జనవరి 27

### తల్లి కోరిక మేరకే గ్రామాభివృద్ధి..



మా అమ్మ శాంతమ్మ కోరిక మేరకే సొంతూరును అభివృద్ధి చేశాం. ఇప్పటి వరకు మా సొంత డబ్బులతోనే పనులు చేసినం. గ్రామ పంచాయతీని పూర్తిగా సొంత డబ్బులతోనే నిర్మించగా, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన ₹12లక్షలు చెక్కు రూపంలో గ్రామాభివృద్ధి కమిటీకి ఇచ్చాం.
- చెన్నాడి సుధాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ

### గ్రామాభివృద్ధే ధ్యేయం..



గ్రామాభివృద్ధే లక్ష్యంగా మా కుటుంబం పనిచేస్తోంది. ఇప్పటికే గ్రామంలో పాఠశాల, గ్రామపంచాయతీ, వివిధ సామాజిక వర్గాలకు భవనాలు నిర్మించాం. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు ఇచ్చాం. మార్తాండరావు ట్రస్టు ఏర్పాటు చేసి విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నాం.
- చెన్నాడి రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్



కోరెంలో చెన్నాడి కుటుంబం వారు సొంత ఖర్చులతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం



కోరెంలో చెన్నాడి కుటుంబం వితరణ చేసిన స్థలంలో నిర్మించిన రైతు వేదిక

# చెరువుల మరమ్మతుకు ప్రణాళికలు

- ఈఎన్సీ శంకర్
- పలు గ్రామాల్లో చెరువుల పరిశీలన



చిన్నబోనాలలోని చెరువును 9వ ప్యాకేజీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలిస్తున్న ఈఎన్సీ శంకర్, ఎస్‌ఈ శివశంకర్

రాజన్న సిరిసిల్ల జనవరి 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని చెరువుల మరమ్మతుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈఎన్సీ శివశంకర్ అధికారులను ఆదేశించారు. ఎస్‌ఈ శివశంకర్, 9వ ప్యాకేజీ ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన జిల్లాలో పర్యటించారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గట్‌గట్ చెరువు, సిరిసిల్ల అర్బన్ మండలం చిన్నబోనాల, గంభీరావుపేట మండలంలోని పెద్ద చెరువులను సందర్శించి, పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువు కట్టలు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గట్‌గట్‌చెరువు, చిన్నబోనాల, మల్లారెడ్డిపేట పెద్దచెరువుల తూము మరమ్మతుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వానకాలంలో కట్ట తెగిన చిన్నబోనాల చెరువును పరిశీలించారు. కట్ట బలహీనంగా ఉన్నందున వెంటనే పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మూడు చెరువుల మరమ్మతుల కోసం సుమారు రూ.కోటికి పైగా ఖర్చు అవుతుందని అధికారులు ఆయనకు వివరించారు. వచ్చే వానకాలంలోగా చెరువుల మరమ్మతు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిం చి, తూములు, కట్టల పటిష్టంపై వివరాలు పంపాలని సూచించారు.

## తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి: ఏవో

కోనరావుపేట, జనవరి 27: వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వరి పంటకు తెగుళ్లు సోకుతున్నాయని మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా జింక్‌ధాతు లోపం, సల్ఫైడ్ దుష్ప్రభావంతో తెగుళ్లు సోకుతున్నాయని, నివారణకు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. అంతేకాకుండా పొలంలో మురుగు నీరు నిల్వకుండా తీసివేసి, మంచి నీరు అందించినప్పుడే తెగుళ్ల ప్రభావం ఉండదన్నారు. రైతులు సంబంధిత క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి, జనవరి 27: రుద్రంగిలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చందుర్తి సెస్ ఏఈ మహేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.



సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పక్కన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

# సీఎంతో ప్రభుత్వ విప్ ఆది భేటీ

వేములవాడ, జనవరి27: వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో శనివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భేటీ అయ్యారు. సీఎంతోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క, సీఎం ప్రత్యేక సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలోని సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం సాగునీటిపై ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు తాగు, సాగునీటికి ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరానన్నారు. వేములవాడ రూరల్ మర్రిపెల్లిలోని మర్రిపల్లి చెరువు, కోనరావుపేట మండలం లచ్చంపేట చెరువులను రిజర్వాయర్లుగా మార్చడానికి నిధులు విడుదల చేయాలన్నారు. భీమారం మండలం గోవిందారం చెరువులోకి పోతారం రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని విడుదల చేయాలని కూడా కోరినట్లు తెలిపారు. అలాగే ఎగువమానేరు 9వ ప్యాకేజ్ పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరానన్నారు. అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వీటీడీఏ పరిధిలో వేములవాడ పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరామని తెలిపారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

తెలంగాణ చౌక్, జనవరి 27: విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తిగల క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన బాలికలను శనివారం తన కార్యాలయంలో అభినందించారు. కిక్‌బాక్సింగ్‌లో పలు విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులను సత్కరించారు. ఇక్కడ కోచ్ శ్రీనివాస్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

### పోలీస్ అధికారులకు రివార్డులు

తెలంగాణ చౌక్, జనవరి27: ఒంటరి మహిళలే లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులను ఎస్పీ అఖిల్‌మహాజన్ శనివారం అభినందించారు. వివరాల్లోకి వెళ్తే.. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన రుద్రాపు పోషవ్వ అనే వృద్ధ మహిళ ఆరోగ్యం బాగోలేక డాక్టర్ వద్ద చూపించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలానికి చెందిన సిద్ధన యాదవ్వ, బోదాసు సురేశ్ ఆమె మెడలోని పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయగా, సీఐ సదన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా యాదవ్వ, సురేశ్ ప్రస్తుతం సిద్దిపేటలో ఉంటున్నట్లు గుర్తించారు. ఈ నెల 26న వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన రూరల్ సీఐ సదన్‌కుమార్, ఆర్‌ఎస్‌ఐ జునైద్, సిబ్బందిని అభినందించి రివార్డు అందజేశారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశంలో మాట్లాడుతున్న రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్

# భక్తులకు మెరుగైన వసతులు

- రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్
- అతిథి గృహంలో సమన్వయ సమావేశం

వేములవాడ టౌన్, జనవరి27: మామిడిపల్లిలో ఫిబ్రవరి 9న నిర్వహించే మాఘ అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని వేములవాడ రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రాజన్న ఆలయ అతిథి గృహంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ కొక్కుల భారత, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్‌ఐ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రాజన్న ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, ఇన్‌చార్జి నూగూరి నరేందర్, ఉప సర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో రద్దీ

- 30వేలకు పైగా భక్తుల రాక
- సమకూరిన ₹18లక్షలపైగా ఆదాయం



కోడెమొక్కు చెల్లించుకుంటున్న న్యాయమూర్తి మాధవీలత

వేములవాడ టౌన్, జనవరి 27: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, కోడె మొక్కు తీర్చుకున్నారు. క్యూలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.18లక్షల ఆదాయం సమకూరగా, స్వామివారిని 30వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా, స్వామివారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు శ్రీనివాసరావు, మాధవీదేవి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వారు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకొని, స్వామివారికి పూజలు చేశారు. ఈవో కృష్ణప్రసాద్ వారికి ప్రసాదాన్ని అందించారు. ఇక్కడ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నీలిమ, వేములవాడ కోర్టు సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, ఏఎస్పీ చంద్రయ్య, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్డీవో మధుసూదన్, సీఐ కరుణాకర్, కోర్టు సూపరింటెండెంట్ అంజయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, సెక్రటరీ దివాకర్ ఉన్నారు.

## ఆరోపణలు చేస్తే సహించం

సిరిసిల్ల రూరల్, జనవరి 27: చెట్లు అమ్ముకున్నామంటూ తమపై ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ-నాంపల్లి దంపతులు హెచ్చరించారు. శనివారం వారు తంగళ్లపల్లిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. శనివారం గ్రామసభలో చెట్లు కొట్టే విషయంపై గ్రామస్తుల సమక్షంలో చర్చించామని, లెక్కలు అన్ని గ్రామస్తుల ముందుంచామన్నారు. కొందరు కావాలని తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇక్కడ ఉప సర్పంచ్ నాగరాజు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## అదనపు కోర్టు మంజూరు చేయాలి

వేములవాడ, జనవరి 27: వేములవాడ కోర్టులో జూనియర్ సివిల్ అడిషనల్ కోర్టు మంజూరు చేయాలని హైకోర్టు జస్టిస్ మాధవిదేవిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు కోరారు. కోనరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిని కూడా వేములవాడ కోర్టు పరిధిలోకి అనుమతించాలని కోరారు. కోర్టుపై అంతస్తు భవన నిర్మాణానికీ నిధులు మంజూరు చేయాలన్నారు. ఇక్కడ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, తదితరులు ఉన్నారు.

## అధికారులకు సన్మానం

చందుర్తి, జనవరి 27: జీపీ పాలకవర్గ పదవీకాలం ముగిస్తున్నందున మండల అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందిని మూడపల్లిలోని రైతు వేదికలో సన్మానించారు. ఇక్కడ ఎంపీడీవో రవీందర్, సర్పంచ్ అంజిబాబు, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీఎం రజిత, ఏపీవో రాజయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవిశంకర్, ఏఈవో రమ్య, తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



విజయసంకేతం చూపుతున్న మండల అధికారుల జట్టు

ఎల్లారెడ్డిపేట, జనవరి 27: మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా సందడి నెలకొన్నది. శనివారం మొదట పాత్రికేయులు, ప్రజాప్రతినిధులకు జరిగిన మ్యాచ్ ఉత్కంఠగా సాగి రెండు పరుగుల తేడాతో ప్రజాప్రతినిధులు గెలుపొందారు. ఫైనల్ మ్యాచ్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులకు మధ్య మ్యాచ్ జరుగగా, మండల అధికారుల జట్టు విజయం సాధించింది. ఇక్కడ ఎంపీడీవో చిరంజీవి, ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, కెప్టెన్లు దుంపేటి గౌరీశంకర్, రాజు, పందిళ్ల పరశురాములు ఉన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

బోయినపల్లి, జనవరి27: క్రీడలతో మానసికోల్లాసం కలుగడంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని ఎస్‌ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు. మల్కాపూర్‌లో సర్పంచ్ కొరేపు నరేశ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించగా, ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులకు వాలీబాల్ క్రికెట్ కిట్లు వితరణ చేశారు. తర్వాత సర్పంచ్ నరేశ్‌ను యువత అభినందించారు.

## స్వగ్రామం చేరిన మృతదేహం

చందుర్తి, జనవరి 27: చందుర్తి మండల కేంద్రానికి చెందిన కైరా నాగయ్యగౌడ్(55) ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లగా, ఈ నెల 8న గుండెపోటుతో అక్కడ మృతి చెందాడు. శనివారం నాగయ్య మృతదేహం స్వగ్రామం చేరుకోవడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.

## విద్యార్థులకు అల్పాహారం

వేములవాడ రూరల్, జనవరి 27: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు వసుంధర పిల్లింగ్‌స్టేషన్ యాజమాని వసుంధర జనార్దన్‌రెడ్డి అల్పాహారం వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళలో అల్పాహారానికి అయ్యే ఖర్చును చెల్లించేందుకు వసుంధర్ పిల్లింగ్‌స్టేషన్ యజమానులు ముందుకు రావడం సంతోషకరమన్నారు.

## పాఠశాలకు దాతల చేయూత

కోనరావుపేట, జనవరి 27: సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పలువురు దాతలు చేయూతనందించినట్లు ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి తెలిపారు. మొగిలిపాలెం బాబు మినరల్ వాటర్‌ప్లాంట్, పూర్వ విద్యార్థులు మైక్‌సెట్, హిందూ చైతన్య సమితి, పుట్ట నర్సయ్య, ఓద్యారపు శేఖర్, షేక్ మహ్మద్ అన్వారీబేగం పాఠశాల అభివృద్ధికి రూ87వేల వరకు అందించినట్లు తెలిపారు.

## క్రీడాకారులకు టీషర్ట్‌ల పంపిణీ

వేములవాడ రూరల్, జనవరి 27: వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లికి చెందిన క్రీడాకారులకు టీషర్ట్‌లను సర్పంచ్ సుమన్ పంపిణీ చేశారు. ఆటల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇక్కడ వార్డు సభ్యులు, క్రీడాకారులు ఉన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

గంభీరావుపేట/వేములవాడ రూరల్/ చందుర్తి/కోనరావుపేట/ఇల్లంతకుంట, జనవరి 27: గంభీరావుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జన విజ్ఞాన వేదిక, విద్యాశాఖ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్స్‌ఫర్డ్ ఇం గ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ రాష్ట్ర కమిటీ సభ్యుడు రామరాజు, సభ్యులు, తదితరులు ఉన్నారు.

- వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు తిరుపతి పేర్కొన్నారు. ఇంగ్లిష్ మీడియంలో వేములవాడ కస్తూర్బాగాంధీ విద్యాలయం, జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల, రూరల్ మండలంలో జడ్పీహెచ్‌ఎస్ చెక్కపల్లి, జడ్పీహెచ్‌ఎస్ వట్టెంల పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. తెలుగు మీడియంలో అర్బన్‌లో జడ్పీహెచ్ గర్ల్స్ (వేములవాడ), జడ్పీహెచ్‌ఎస్ తిప్పాపూర్, రూరల్ మండలంలో జడ్పీహెచ్‌ఎస్ ఫాజుల్‌నగర్ ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచాయి. అలాగే కృష్ణవేణి టాలెంట్ స్కూల్, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్స్ ప్రైవేట్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలువగా, హెచ్‌ఎంలు బహుమతులు అందించారు.
- చందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ పోటీలు నిర్వహించారు. మూడపల్లి పాఠశాలకు చెందిన వీ మనీచరణ్, వీ వైశాలి, కే షకీనాబేగం ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యుడు వికృతి లక్ష్మీనారాయణ తెలిపారు. ఇక్కడ హెచ్‌ఎం శంకర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారా య ణ, నోడల్ ఆఫీసర్ వినయ్‌కుమార్ ఉన్నారు.
- కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహించారు. వట్టిమల్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు వర్షిణి, వైష్ణవి మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చూపగా, వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఇక్కడ కోఆర్డినేటర్ మధు, హెచ్‌ఎం రాజేశం, టీచర్లు అశోక్, చిరంజీవి, భూమేశ్, రహీమ్ ఉన్నారు.
- ఇల్లంతకుంట మండల విద్యా వనరుల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయం, గురుకుల, మోడల్ స్కూల్‌తోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 8, 9, 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించినట్లు ఎంఈవో బన్నాజీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రేమలత తెలిపారు. మోడల్ స్కూల్, అనంతగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొత్తూరులోని వివేకానంద కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటి ఫిబ్రవరి 3న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.